# “నేను మీతో చెప్పునదేమనగా”

(కొండమీద ప్రసంగం, 1)

## చదువుటకు నియమించినవి #8

V. రెండవ పస్కానుండి మూడవ దాని వరకు (కొనసాగింది).
  F. కొండమీద ప్రసంగం.
    1. పరిచయపు ప్రతిపాదనలు (మత్తయి 5:1, 2; లూకా 6:17-20).
    2. ధన్యతలు: మెస్సీయా ప్రజలకు వాగ్దానాలు (మత్తయి 5:3-12; లూకా 6:20-26).
    3. మెస్సీయా ప్రజల (బాధ్యతలు) ప్రభావము (మత్తయి 5:13-16).
    4. మెస్సీయా బోధకు పాత నిబంధనకు గల సంబంధం- పాత నిబంధన విషయంలో మానవ కల్పిత పారంపర్యాలు (మత్తయి 5:17-48; లూకా 6:27-30, 32-36).
    5. మత సంబంధమైన కార్యకలాపాలకు అంతరంగ శుద్ధి కావాలి పై పై నటనలకు కాదు (మత్తయి 6:1-18).

## పరిచయం

మనగత పాఠం ముగిసేసరికి, తన మరణానంతరం తన కార్యకలాపాలను కొనసాగించే మనుష్యులను యేసు ఏర్పరచుకున్నాడు. మెస్సీయ రాజ్యంలో ప్రజలు దేనికొరకై నిర్దేశింపబడ్డారో అందులకు వారిని సిద్ధపరచడానికి గాను సవిస్తరమైన ఉపన్యాసాన్ని ఆయన విడుదల చేశాడు. దీనిని “కొండమీద ప్రసంగం” అని అంటారు.

అతికుశలమైన ఈ ప్రసంగాన్ని వినడానికి అనేకులకు అవకాశం లభించింది (మత్తయి 5:1; 7:28; లూకా 6:17; 7:1), కాని అది ప్రత్యేకించి యేసు శిష్యులకు ఉద్దేశించబడింది (మత్తయి 5:1, 2; లూకా 6:20). క్రొత్తగా నియమింపబడిన అపొస్తలులకు క్రొత్త మార్గాన్ని చూపడానికి ఉద్దేశింపబడినట్టు మనం అనుకోవచ్చు.

రాజ్య పౌరుడు కాదగిన వ్యక్తి స్వభావలక్షణాలను యేసు కావించిన చర్చ తెలుపుతుంది (మత్తయి 5:3-6; 6:33; 7:21, 24-27). ప్రాథమికంగా, అప్పటికే యేసు శిష్యుడైనవాడు ఎలా నడుచుకోవాలో అది తెలియజేస్తుంది.

ఈ ప్రసంగం నీవు చదువుతున్నప్పుడు, ధర్మశాస్త్ర కాలంలో యూదా మత సంబంధమైన శ్రోతలకు యిది వినిపించాడని మనం గ్రహించాలి. ఈ విధంగా ప్రభువు యూదా మత సంబంధమైన సుప్రీం కోర్టు (సన్‌హెడ్రిన్)ను (మత్తయి 5:22), బలిపీఠముమీద బలులకు (మత్తయి 5:23), యెరూషలేముకు (దేవుని పట్టణానికి) (మత్తయి 5:35) ఆయన సూచిస్తున్నాడు. ఏదియెలాగున్నా, ప్రభువు క్రొత్త నిబంధనలోని

భాగంగా ఈ మాటలు భద్రం చేయబడ్డాయి. గనుక, వాటిని వర్తింపజేయడంలో, క్రైస్తవ భావాలకు అనుకూలమైన భావాలనే మనం ఉపయోగించాలి. (ఉదాహరణకు, "కావున నీవు నీ బలిపీఠమునొద్ద అర్పణము నర్పించుచుండగా" [5:23] అని అక్కడ చెప్పబడిన భావన నీవు దేవుని ఆరాధించుటకు వచ్చినప్పుడు అని సూచిస్తుంది).

ఈ ప్రసంగం బాగుగా రూఢియైన రూపంలో మత్తయి 5-7ల్లో కన్పిస్తుంది. కుదింపబడిన రూపంలో, అది లూకా 6:20-49లో ఉంది. ఈ రెండు వర్ణనలో వ్యత్యాసాలున్నాయి. ఉదాహరణకు, మత్తయిలో 107 వచనాలుంటే, లూకాలో 30 వచనాలే ఉన్నాయి. మరియు అక్కడ యిక్కడ వ్యత్యాసంగా ఉన్నాయి. ఈ వ్యత్యాసాలను నేనంత పట్టించుకోను. మత్తయి దీర్ఘమైన పాఠాంతరం; లూకా క్లుప్తమైన పాఠాంతరం ఇచ్చినట్టున్నారు.[1] కొంచెం వ్యత్యాసమైన పదజాలం ఉపయోగించారు.[2] (ప్రభువైన యేసు ఏమి చెప్పాడో దాని సంగ్రహమేగాని, పలికిన ప్రతిమాటను మత్తయి గాని లూకా గాని యివ్వలేదని ఎక్కువమంది ఏకీభవిస్తారు).[3]

చాలా మంది విద్యార్థులకు ముఖ్యంగా శ్రద్ధ కలిగించేదేమంటే, మత్తయి ప్రకారం, "ఆయన ఆ జనసమూహమును చూచి కొండయెక్కి" బోధించకముందు "కూర్చుండి" (మత్తయి 5:1) అనేదే. ఆయన బోధించకముందు, దీనికి భిన్నంగా, "ఆయన వారితో దిగివచ్చి మైదానమందు నిలిచినప్పుడు" అని లూకాలో ఉంది (లూకా 6:17). ఈ రెండింటిని సమన్వయపరచడం అసాధ్యం. కొండదిగువ భాగాన ఆయన మైదానము మీదికి దిగివచ్చి మొదట జన సమూహములను స్వస్థపరచిన తరువాత ఆయన తిరిగి కొండ ఎక్కి, జనులు వినగల దూరంలో ఉన్నప్పుడు, ఆయన కూర్చుండి తన శిష్యులకు ఉపదేశించే అవకాశముంది. (తొలి క్రైస్తవ రచయితలలో ఒకడైన) జెరోము ప్రకారం, Horns of Hattin[4] అని పిలువబడే కొండపై జనులు కూడగల సమతలం ఉన్నట్టు, అక్కడ ఆయన ప్రసంగం చేసినట్టు ఆ రోజుల్లో నమ్మేవారట.

మత్తయి, లూకాలలో దాఖలైన ప్రసంగాలు ఒకే విధంగా ఆరంభమై (మత్తయి 5:3-12; లూకా 6:20-23), ఒకే విధంగా అంతమౌతాయి (మత్తయి 7:24-27; లూకా 6:47-49), మరియు మధ్యలో[5] ఒకే విధమైన సాధారణ క్రమాన్ని అనుసరిస్తాయి. అందువలన ఈ రెండు ప్రసంగాలు ఒక్కటేననే నమ్మకం నాకు కలిగింది. అవి అలా ఒకటా కాదా అనేది అంత ముఖ్యమయ్యిందేమీ కాదు. ఆ రెండు ప్రసంగాలూ ఒకటే అవి ఒకే విధంగా దాదాపు ఒకదానికొకటి సమీప కాలంలో,[6] ఒకేరకమైన శ్రోతలకు[7] ప్రకటింపబడియుండవచ్చు. ఈ కారణాన్ని బట్టియైనా, ఆ రెండింటిని కలిపి చదువవచ్చు - అదే మనం యిక్కడ చేసేది.[8] మత్తయి వివరణ సవిస్తరమైనదియు బాగా ఎరిగినది అయినందున, అతని వివరణ ప్రాథమికమయ్యిందిగాను, లూకాది సహాయల మూలంగాను మనం ఉపయోగించుకుందాం.

ఈ ప్రసంగంలోని గొప్ప సత్యాలన్నిటిపై కామెంట్ చేయలేం, సరిగదా వింతగొలిపే ప్రతిపాదనను వివరించలేం. అయినా, ఈ పాఠంలోను, తరువాత దానిలోను, సాటిలేని ఈ ప్రసంగం మొత్తంలో ఉన్న ఉద్దేశాన్ని చూప ప్రయత్నించుదాం.

## “మీరు ధన్యులు”

## (మత్తయి 5:3-12; లూకా 6:20-26)

“ధన్యులు” అనే పదంతో అంతమయ్యే ప్రతిపాదనలతో ప్రసంగం ఆరంభం చేయబడుతుంది. వీటిని “ధన్యతలు” అని పిలుస్తారు. ఈ పేరు బైబిలు యొక్క లాటిన్ తర్జుమా నుండి వచ్చింది. “ధన్యులు” లేక “సంతోషము” అని అర్థమిచ్చేది – ఆ పదం.

యేసును అనుసరించడం అంత సులభమేమీ కాదని కొండమీద ప్రసంగాన్ని చదివే ఎవనికైనా విదితమైయుంటుంది (మత్తయి 5:10–12). ఆయన మాట విని దాని ప్రకారం జరిగించితే అట్టి ప్రజలు ధన్యులౌతారన్న ప్రోత్సాహకరమైన మాటలతో క్రీస్తు దీని ఆరంభిస్తాడు (మత్తయి 7:24, 25 చూడు). కొంతవరకు, నమ్మకమైన శిష్యులు ఈ జీవిత కాలంలో ఈ దీవెనలననుభవిస్తారు. అయితే వాటిని సంపూర్ణంగా అనుభవించ గలిగేది రాబోవు జీవితంలోనే. క్రీస్తుకు లోబడి ఉండుటకు యిష్టపడని వారిమీదికి కలిగే శ్రమలను లూకా రచన చేర్చుతుంది (లూకా 6:24–26[9]).

## “మీరు … అయ్యున్నారు” (మత్తయి 5:13-16)

యేసును వెంబడించడం వలన శిష్యులకు దీవెనలు వస్తాయని ధన్యతలు స్థిరపరుస్తాయి. ఆయన చిత్తం జరిగించడమనేది యితరులకు కూడా దీవెన తెస్తుందని తరువాత క్రీస్తు ప్రకటిస్తాడు. ఆయన శిష్యులు “లోకమునకు ఉప్పయి యున్నారు.” “లోకమునకు వెలుగైయున్నారు” అనడంలో ఆయన ఈ సందేశాన్ని వ్యక్తపరచాడు. పలుకుబడి యొక్క ప్రాముఖ్యత, శక్తిని గూర్చి బైబిల్లో అనేక భాగాలు బోధిస్తున్నాయి. (ఉదాహరణకు, సామెతలు 27:17; హోషేయ 4:9; 1 కొరింథీ. 5:6; 15:33; ఫిలిప్పీ 2:15; 1 పేతురు 2:12). అయితే మత్తయి 5:13–16 కంటే ఎక్కువగా ఆలోచనను రెచ్చగొట్టునది, సవాలు చేయునది మరేదియు లేదు.[10]

## “మీరు విన్నారుగదా …”

## (మత్తయి 5:17-48; లూకా 6:27-30, 32-36)

కొండమీద ప్రసంగంలో పెద్ద భాగం మత్తయి 5:17–48. మోషే ధర్మశాస్త్రము, దానికి సంబంధించిన మానవ కల్పిత పారంపర్యాలకును క్రీస్తు బోధకును తారతమ్యం తెలుపబడింది. ధర్మశాస్త్రంతో ఆయనకున్న సంబంధము, దానితో మనుష్యులు జతచేసిన పారంపర్యాలకును ఎలాటి సంబంధం ఉంటుందో క్రీస్తు శిష్యులు గ్రహింపవలసిన అవసరం ఉంటుంది.

పరిచయపు ప్రతిపాదన ముఖ్యమైయుంది. అది యిలా ప్రారంభించబడింది:

> ధర్మశాస్త్రమునైనను ప్రవక్తల వచనమునైనను కొట్టివేయవచ్చితినని తలంచవద్దు, నెరవేర్చుటకేగాని కొట్టివేయుటకు నేను రాలేదు. ఆకాశమును భూమియు

గతించిపోయిననేగాని ధర్మశాస్త్రమంతయు నెరవేర్చువరకు దానినుండి యొక పొల్లయినను ఒక సున్నయైనను తప్పిపోదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను (మత్తయి 17, 18).

"ధర్మశాస్త్రమును నెరవేర్చుటకేగాని కొట్టివేయుటకు నేను రాలేదు" అని క్రీస్తు చెప్పిన మాటలను ఆధారం చేసికొని, మనం యింకను పాత నిబంధన క్రిందనే ఉన్నామని కొందరు నమ్ముతారు. క్రీస్తు మాటలను యిలా వ్యాఖ్యానించినట్టయితే, దైవ ప్రేరేపితులైన ఆయన అపొస్తలుల తేటైన ఉపదేశాన్ని అసంబద్ధంగా చేసినట్టౌతుంది. పౌలు క్రీస్తు ప్రభువును గూర్చి యిలా వ్రాశాడు: "ఆయన మన సమాధానమైయుండి మీకును మాకును (యూదులకు అన్యజనులకు) ఉండిన ద్వేషమును, అనగా విధిరూపకమైన ఆజ్ఞలుగల ధర్మశాస్త్రమును, తన శరీరమందు కొట్టివేయుట చేత మధ్య గోడను పడగొట్టి, మన ఉభయులను ఏకము చేసెను" (ఎఫెసీ. 2:14). ధర్మశాస్త్రపు విధులను గూర్చి అపొస్తలుడు యింకను యిలా అన్నాడు: "వ్రాతరూపకమైన ఆజ్ఞలకు" సంబంధించిన ఆయన మేకులతో సిలువకు కొట్టి, ... "మనకు అడ్డము లేకుండ దానిని ఎత్తివేసి"యున్నాడు (కొలస్సీ. 12:14, 16).[11]

పాత నిబంధన యూదులకును దేవునికిని మధ్యగల ఒడంబడిక లేక ఒప్పందము అని ఆలోచించుట వలన మత్తయి 5:17, 18లోని క్రీస్తు మాటలను గ్రహించుకొనగలం (ద్వితీయో. 4:13; 5:2, 3 చూడు).[12] పాత నిబంధన దేవునికి ఇశ్రాయేలుకు మధ్యజరిగిన కాంట్రాక్టుగా ఆలోచించు. (ఆ కాంట్రాక్టును ఆలోచించు). ఆ కాంట్రాక్టును "కొట్టివేయడానికి" క్రీస్తు రాలేదు. ఆయన దాన్ని "నెరవేర్చడానికి" వచ్చాడు. ఆయన దానిని తన జీవితం, మరణం, పునరుత్థానాలలో నెరవేర్చాడు. "ఆయన ప్రవచనాలను నెరవేర్చాడు, ధర్మశాస్త్రం కోరినవాటిని ఆయన పాటించాడు, మరియు ధర్మశాస్త్రపు ఉద్దేశాలను పూర్తిచేశాడు (గలతీ. 3:19; 5:14)" అని Will Ed Warren వ్రాశాడు.[13]

నెరవేర్చబడిన నిబంధన లేక కాంట్రాక్ట్ యింకను కాంట్రాక్ట్ నిబంధనగా అమలులో ఉండదు. ఒక స్థలం కొనేటప్పుడు నీవు కాంట్రాక్ట్‌పై సంతకం చేస్తున్నావనుకో. దానికి సంబంధించిన సమస్త షరత్తులను నీవు నెరవేర్చినప్పుడు (పైకం చెల్లించడంతో సహా), అది నెరవేర్చబడిన కాంట్రాక్టు అయ్యుంటుంది. అది యికను ఏ మాత్రము అమలు చేయబడదు. అలాగే, క్రీస్తు ధర్మశాస్త్రాన్ని నెరవేర్చినప్పుడు, దేవుని ప్రజలపై అది అమలులో ఉండదు (గలతీ. 3:16, 19, 24, 25).

కొండమీద యేసు ప్రసంగించినప్పుడు, ధర్మశాస్త్రం యింకను అమలులోనే ఉంది. అది అలా ఉన్నంతకాలం, దాని ఆదేశాలను ఘనపరచవలసిందిగా క్రీస్తు తన శిష్యులకు బోధించాడు (మత్తయి 5:19, 20). ఆయన ఆక్షేపణ ధర్మశాస్త్రానికి కాదు, అయితే దానికి యూదులు యిచ్చే తప్పుడు వ్యాఖ్యానానికి.

దీని వెంటవచ్చే వచనాలలో, యేసు ధర్మశాస్త్ర సంబంధమైన ఆజ్ఞలను వివరించాడు. ఆలాటి ఆజ్ఞలకు లోబడడంలో హృదయ స్వభావాన్ని కాచుకొనడం అవసరమని ఆయన తెలిపాడు. శాస్త్రులు పరిసయ్యులలో జనులు బోధింపబడిన దానికిని ఆయన మార్గానికిని వ్యత్యాసాన్ని ఆయన చూపించాడు.

**హత్య–మరియు కోపము (మత్తయి 5:21–26)**

పది ఆజ్ఞలలో, ఆరవ ఆజ్ఞ యిలా అంది, "నరహత్య చేయకూడదు" (నిర్గమ. 20:13; ద్వితీయో. 5:17). ఈ ప్రాథమిక అవసరం క్రొత్త నిబంధనలో చేర్చబడింది (రోమా 13:9) అయితే హత్య చేయాలనే ఉద్దేశం మరియు హత్యకు దారితీయు పరిస్థితులకు వ్యతిరేకంగా క్రీస్తు దీనిని సవిస్తరంగా వివరించాడు (మత్తయి 5:22). ఇతరులతో విరోధభావాలు ఉన్నవారు వెంటనే వాటిని సర్దుకోవాలని ఆయన ఉపదేశించాడు (23–26 వచనాలు).

**వ్యభిచారము – మోహము (మత్తయి 5:27–30)**

పది ఆజ్ఞలలో[14] ఏడవ ఆజ్ఞ "వ్యభిచారము చేయకూడదు" (నిర్గమ. 20:14; ద్వితీయో. 5:18). ఈ ఆజ్ఞ కూడా క్రొత్త నిబంధనలో భాగంగా చేయబడింది (రోమా 13:9) కాని మరల క్రీస్తు దీన్ని వివరించి, ఈ సందర్భంలో ఆయన మోహానికి వ్యతిరేకంగా మాట్లాడాడు (మత్తయి 5:28). నిషేధింపబడిన కామేచ్ఛను మన జీవితాలలో నుండి "తొలిగించుకోమని" ప్రోత్సహించాడు (మత్తయి 5:29, 30).[15]

**విడాకులు – హేతువు (మత్తయి 5:31, 32).**

పరిత్యాగానికి సంబంధించిన అంశం గూర్చి, వ్యభిచారం మీద ప్రభువు యింకను ఎక్కువ మాట్లాడాడు.[16] ఆయన ద్వితీయో. 24:1–4నుండి కోట్‌చేసి, "పరిత్యాగ పత్రికను" గూర్చి ప్రస్తావించాడు – ఆ ఆజ్ఞ క్రొత్త నిబంధనలోనికి తేబడలేదు. "ఏ హేతువు చేతనైనా" (మత్తయి 19:3) పరిత్యజించడం న్యాయమేనంటూ కొందరు శాస్త్రులు ద్వితీయో. 24:1–4ను వ్యాఖ్యానించారు. వివాహపు జంటలో ఎవరేని ఒకరు లైగింక విశ్వాసం కలిగి ఉంటే[17] లేఖనానుసారంగా పరిత్యజించ వచ్చునని ప్రభువు సూచించాడు (32 వ.).[18]

**ప్రమాణాలు – సరిగానుండు స్థితి (మత్తయి 5:33–37).**

తరువాత తారతమ్యం ప్రమాణాలు చేయడానికి సంబంధించింది. లేవీ. 19:12; సంఖ్యా. 30:2; ద్వితీయో. 23:21, 23 వంటి లేఖన భాగాలను యూదుల బోధకులు ఎలా సూచిస్తున్నారో, 33వ వచనంలోని ప్రభువు కొటేషన్ తెలుపుతుంది. కొన్ని ప్రమాణాలను యూదులు చేయనిస్తున్నారు, కొన్నింటిని నిషేధిస్తున్నారు. క్రీస్తయితే, ప్రమాణమే చేయవద్దని తెలుపుతున్నాడు (మత్తయి 5:34; యాకోబు 5:12ను చూడు).[19] సత్యం చెప్పడంలో క్రీస్తు శిష్యులు నిలకడగా ఉండాలి. తమ మాటను అంగీకరించేలా యితరులను ఒప్పించడానికి ప్రమాణాలు అనవసరం అని ఆయన అన్నాడు.

**దెబ్బకు దెబ్బ – ఎదిరించకుండుట**

**(మత్తయి 5:38–42; లూకా 6:29, 30, 34)**

ఇంతవరకు యేసు చెప్పిన మాటలను ఆలకిస్తున్న కొందరు, తాము నిజంగా

వింటున్నామా లేదా అని ఆశ్చర్యపోయి ఉండవచ్చు. అలాగైనట్టయితే, ఆయన చూపించిన చివరి రెండు తేడాలు తడబడేలా చేసేవే.

తరువాత తారతమ్యం "కంటికి కన్ను, పంటికి పన్ను" అనేదానికి సంబంధించింది (మత్తయి 5:38). ఇది నిర్గమ. 21:24; లేవీ. 24:20; ద్వితీయో. 19:21ల్లో ఉంది. పాత నిబంధనలోని ఈ ఉపదేశం అధికారపూర్వకమైన తీర్పులకు సంబంధించింది. ఇందులో ఉన్న ఒక ఉద్దేశమేమంటే, యివ్వబడే శిక్షను పరిమితి చేయడం. అయితే విషాధనీయంగా ఈ ఉపదేశాన్ని యూదులు, వ్యక్తిగతమైన పగతీర్చుకొనడానికి వర్తింపజేశారు.[20]

దెబ్బకు ఎదురుదెబ్బ కొట్టవద్దని, వ్యక్తిగతంగా పగ తీర్చుకోవద్దని ప్రభువు బోధించాడు. "రెండవ మైలుకూడా వెళ్లుమని" ఆయన తమ అనుచరులకు ఆజ్ఞాపించాడు (మత్తయి 5:41 చూడు). అవసరమైతే అవమానానైనా భరించమని ఆయన వారికి తెలియజేశాడు (మత్తయి 5:39-42;[21] 1 కొరింథీ. 6:7).

**శత్రువులు - ప్రేమ (మత్తయి 5:43-48; లూకా 6:27, 28, 33, 34, 36).**

తరువాత, యేసు శత్రువులను ఎలా చూడాలో తెలిపాడు. ఈ తారతమ్యానికిని ముందు చెప్పిన దానికిని మధ్య చాలా దగ్గర సంబంధముంది.[22]

"నీ పొరుగువారిని ప్రేమించు"మని ధర్మశాస్త్రం ఆజ్ఞాపించింది (లేవీ. 19:18). ఒకడు తన పొరుగువానిని ప్రేమించినంతకాలం, శత్రువును ద్వేషించడం సరియేనని యూదా మత బోధకులు వ్యాఖ్యానించారు (మత్తయి 5:43). అయితే, ఆ చేర్పు పాత నిబంధనలో కన్పించదు.[23]

పొరుగువానిని ప్రేమించుమనే సూత్రానికి ప్రభువు హృదయ పూర్వకంగా క్రొత్త నిబంధనలో తన ఆమోదముద్రను వేశాడు (మత్తయి 22:39; రోమా 13:8-10; గలతీ. 5:14; యూకోబు 2:8) అయితే, శత్రువులను ద్వేషించుడనే పద్ధతిని ఆయన స్థిరంగా ఎదిరించాడు. తమ శత్రువులను ప్రేమించి వారి కొరకు ప్రార్థించుడని ఆయన తన శిష్యులకు బోధించాడు, దేవునివలేనే, మనుష్యుల అవసరతల విషయమై అక్కర కలిగియుండుడని తెలిపాడు (మత్తయి 5:44-48).[24]

## "అయితే మీరు - చేయునప్పుడు ..."

## (మత్తయి 6:1-18)

గతంలో, శాస్త్రుల నీతికంటెను పరిసయ్యుల నీతికంటెను తమ నీతి అధికం కావాలని తన శ్రోతలను క్రీస్తు హెచ్చరించాడు. (మత్తయి 5:20). అనేక మంది శాస్త్రులు పరిసయ్యుల భక్తి కార్యకలాపాలు మనుష్యుల పొగడ్తకొరకు జరిగేవేగాని, దేవుని మెప్పు కొరకు జరిగేయి కాదు. గనుక దేవునికి లోబడడంలో సరియైన దృష్టియొక్క ఆవశ్యకతను క్రీస్తు ప్రభువు నొక్కి పలికాడు: "మనుష్యులకు కనబడవలెనని వారియెదుట మీ నీతి కార్యము[25] చేయకుండ జాగ్రత్తపడుడి; లేనియెడల పరలోకమందున్న మీ తండ్రియొద్ద మీరు ఫలము పొందరు" (6:1). ఆయన దేన్ని గూర్చి మాట్లాడాడో తెలపడానికి మూడు ఉదాహరణలను యిచ్చాడు.

**ధర్మము చేయుట (2-4 వచనాలు)**

ధర్మం చేసే యూదుల పద్ధతిని గూర్చి ప్రభువు తొలిగా మాట్లాడాడు. "ధర్మము" అని ఉపయోగించిన గ్రీకు పదానికి ప్రాథమికంగా, "కనికరపు కార్యము" అని అర్థం. పేదలకు యిచ్చుట అనేది పవిత్రమైన బాధ్యతయని పాతనిబంధన బోధిస్తుంది (ద్వితీయో. 15:11). కాని కొందరు యూదులైతే వారి కానుకలు లాభసాటివై యుండాలని కోరుకున్నారు (మత్తయి 6:2). అట్టిది నెమ్మదిగా, యితరుల దృష్టికి తేకుండా చేయాలని ప్రభువు తన అనుచరులకు ఆదేశించాడు (3, 4 వచనాలు).

"కుడిచెయ్యి", "ఎడమచెయ్యి" (3 వ.), "రహస్యంగా" (4 వ.) అనే మాటలను పట్టుకొని, తాము యిచ్చేది ఎవరికే తెలియకూడదంటూ, దానికి క్రైస్తవులు అర్థం చెప్పారు. అలాటప్పుడు, "మీ వెలుగు ప్రకాశింప నీయ్యుడి" "మనుష్యులు మీ సత్క్రియలను చూచి" అన్న క్రీస్తు మాటను ఈ భావన వ్యతిరేకిస్తుంది (5:16 చూడు).[26] "ఆ ఆజ్ఞ ప్రసిద్ధిచేయడాన్ని నిషేధించదు, కాని ప్రసిద్ధి కావాలనే స్వభావాన్ని నిషేధిస్తుంది" అని మెగార్వే అన్నాడు.[27]

**ప్రార్థించడం (7-15 వచనాలు)**

ప్రభువు యొక్క రెండవ ఉదాహరణ ప్రార్థనకు సంబంధించింది. వారి ప్రార్థనల విషయంలో బహిరంగంగా వేషధారులవలె చేయవద్దనీ, వ్యక్తిగతమైన ప్రార్థనలు రహస్యంగా చేసే ప్రార్థనలను అలవరచుకోమనీ ఆయన తన శిష్యులను కోరాడు (6:5, 6).

ప్రభువైన యేసు ప్రార్థన అనే అంశం మీద ఉన్నప్పుడు, ఆయన యింకను యితర వివరాలనిచ్చాడు: "వ్యర్థమైన మాటలు" ఉచ్చరించడాన్ని ఖండించాడు (వ. 7). ఆదర్శమైన ప్రార్థనను ఆయన తన శ్రోతలతో పంచుకున్నాడు (9-13 వచనాలు).[28] మాదిరి ప్రార్థనలో క్షమాపణ చేర్చబడింది. ఇతరులను క్షమించు అవశ్యకతను గూర్చి క్రీస్తు ఆలోచనను రేకెత్తించే మాటలను మాట్లాడాడు (14, 15 వచనాలు).

**ఉపవాసం (16-18 వచనాలు).**

మూడవ ఉదాహరణ ఉపవాసాన్ని గూర్చినది. ఉపవాసముండాలని పాత నిబంధనలో ప్రత్యేకమైన ఆజ్ఞ ఏదీలేదు. అయితే పాప పరిహారార్థ దినాన, తమ్మును తాము "దుఃఖపరచుకోవలసిందిగా" యూదులకు చెప్పారు (లేవీ. 16:29, 31), అలా చేయడానికి ఉపవాసముండడం ఒక మార్గం (కీర్తన. 35:13). తరువాత కాలంలో, జాతీయ విపత్తులను జ్ఞాపకం చేసికొనడానికిగాను ఉపవాసాలు నెలకొన్నాయి (జెకర్యా 8:19). ప్రభువు కాలం వచ్చేసరికి, పరిసయ్యులు వారానికి రెండు మారులు ఉపవాసముంటున్నారు (లూకా 18:12). ఆ దినాల్లో, వారు తమ్మును "ఆయాసపరచుకొంటున్నట్టు" ప్రతివానికి తెలిసేలా భద్రం వహిస్తున్నారు. "నీవు ఎప్పుడైనా ఉపవాసముంటే, అది నీ కొరకే ఉంచుకోవాలి" (16-18 వచనాలు).[29]

# ముగింపు

కొండమీద ప్రసంగం నేటికిని సవాలుగనే నిలిచింది. మొదట విన్నవారి మీద అది ఎంతటి ప్రభావం కనుపరచిందో, నేడు దానితో పరిచయం కలిగిన మనకు గ్రహింపు కాకపోవచ్చు. నీవు ఏ విధంగా నిర్వచింపదలచుకున్నా, ఆ ప్రసంగం విప్లవాత్మకమయిందే. క్రీస్తు శ్రోతలు గతంలో తన జీవితకాలమంతా విన్నదానికి, అంతాకాకపోయినా, అందులో ఎక్కువ భాగం వ్యతిరేకంగానే ఉన్నట్టుంది. లోకానికి ప్రియముగా నేడు ఉన్న భావాలకు కూడ ఆయన ఉపదేశాలు వ్యతిరేకంగానే ఉన్నట్టున్నాయి.

మన తరువాత పాఠంలో, ప్రసంగం యొక్క క్లుప్త సర్వేను మనం ముగించబోతాం అంత వరకు దాని సూత్రాలను మన జీవితాలకు వర్తింపజేసికొనడంలో తడవుచేయవద్దు. ఈ ఉపదేశాలు, ఆనాటి క్రీస్తు శిష్యులకు ఈ ఉపదేశాలు ఉద్దేశింపబడ్డాయి (మత్తయి 5:1–2) – మరియు అక్కడ నిలిచియున్న జనసమూహాలకు కూడా (మత్తయి 7:28) – మన కొరకు అవి భద్రపరచబడ్డాయి. క్రీస్తు ప్రభువు యిలా అన్నాడు: “కాబట్టి యీ నా మాటలు విని వాటిచొప్పున చేయు ప్రతివాడును బండమీద తన యిల్లు కట్టుకొనిన బుద్ధిమంతుని పోలియుండును” (మత్తయి 7:24). మన స్టడీ ద్వారా నీవు ఆయన మాటలు “వింటున్నావు.” నీవు వాటి ప్రకారం జీవింపనారంభించావా?

---

సూచనలు

[1]దైవ ప్రేరేపితుడైన ప్రతి రచయిత తన ఉద్దేశాలకు సరిపోయే భాగాన్ని ఈ ప్రసంగంనుండి తీసుకొనడం జరిగింది. ప్రసంగాలు ఆరు వచనాలు మత్తయి దాఖలు చేసినవి లూకా రచనలో ఉన్నాయి. [2]మత్తయి మార్కుల కాలం మధ్య వ్యత్యాసం ఉన్నప్పుడు, ప్రభువు మాటలను మత్తయి ఒక సారి రిపోర్టు చేస్తుండవచ్చు. (అదే ప్రసంగంలో) యింకొక సమయంలోని దాన్ని చెప్పుతూ ఉండవచ్చు. [3]ముందుగా చెప్పినట్టే మత్తయిలోని కొన్ని వచనాలు లూకాలో కన్పించవు. లుకాలో ఉన్న ఏడు వచనాలు మత్తయిలో కన్పించవు. [4]దేశపటం చూడు. [5]ఈ పాఠంలోను, “రెండు మార్గాలు” అనే పాఠంలోను చదవడానికి నియమింపబడిన లేఖన భాగాలను చూడు. [6]ప్రసంగం తరువాత రెండు రచనలలోను యేసు కపెర్నహూములోని శతాధిపతి సేవకుని స్వస్థపరచినట్టు దాఖలు చేస్తాయి (మత్తయి 8:5–13; లూకా 7:1–10). [7]మత్తయి 5:1; 8:1, 5ను లూకా 6:17, 20; 7:1లతో పోల్చి చూడు. [8]వ్యక్తిగతమైన నీ పఠనంలో ఈ రెండు రచనల్లోని ప్రసంగాన్ని పోల్చి చూడవచ్చు: అవి ఎలా ఒకటిగా ఉన్నాయి? అవి ఎలా వ్యత్యాసంగా ఉన్నాయి? మత్తయిలో కన్పించని సమాచారం కొన్ని సందర్భాలలో లూకాలో ఉంది. [9]“ధనికులు”, “పేదలు” అని లూకా ఉపయోగించింది ప్రాథమికంగా ఆత్మ సంబంధమైనవిగానే సూచింపబడ్డాయి. మత్తయి లూకాల్లో పోల్చి చూస్తే ఈ సంగతి తేలిపోతుంది. [10]మత్తయి 5:13–16వరకు తరువాత పాఠంలో వివరంగా చదువుదాం. “నీవు తలంచేదానికంటే నీవు విలువైన వాడవు,” “మీ వెలుగు ప్రకాశింపజేయుడి,” అనే పాఠాలను చూడు.

[11]ధర్మశాస్త్రాన్ని సిలువలో మేకులతో కొట్టి … అనే సమాచారం కొరకు “రక్షణను గ్రహించుట” అనే రచనలోను చూడు. [12]ఎక్కువ నిబంధనలకు కూడా పై దానిలోనే చూడు. [13]Will Ed Warren, Class Syllabus, *The Life of Christ*: *The Synoptic Gospels*, Harding University, 1991, 26. [14]“Decalogue” అనేది రెండు గ్రీకు పదాలనుండి వచ్చింది – deka (“Ten”), and logos (“Word”). అది అలా పది మాటలు అనే భావమిస్తుంది – అది పది ఆజ్ఞలను సూచించడానికి ఉపయోగింపబడింది. [15]శరీర అవయవాలను తుంచి వేయాలని క్రీస్తు మత్తయి 5:29, 30లో సెలవివ్వడం లేదు. దేహము దేవుని ఆలయమైయుందనే బైబిలు ఉపదేశానికి అది విరోధమైయుంది (1 కొరింథీ. 6:19; 3:17). శరీర అవయవాలను నరికి వేసికోడం వలన మానవ హృదయ స్థితి మార్పునొందదు (మత్తయి 15:19),

తన పాయింటును ప్రభువు అతిశయోక్తిగా వినియోగించుకున్నాడు. [16]వెనుక ఉన్న మూడు వచనాలతో మత్తయి 5:31, 32లను చేర్చవచ్చు. 32వ వచనంలో "నేను మీతో చెప్పునదేమనగా" అనే వాక్యం ఉంది గనుక నేను వాటిని వేరుగా ఎత్తి రాశాను. [17]గ్రీకులోనైతే ఈ "జారత్వమునకు" మరో పదం వినియోగింపబడింది. [18]ఈ విషయం మత్తయి 19:3–9లో విస్తరింపజేయబడింది. [19]పౌర సంబంధమైన ప్రమాణాలను యిది ఆటంకపరచలేదు. సన్‌హెడ్రిన్‌చే తీర్పుచేయబడినప్పుడు, యేసు ప్రమాణంకిందనే బదులిచ్చాడు (మత్తయి 26:63, 64). [20]వ్యక్తిగతమైన ప్రతీకారానికి ఈ పాతనిబంధన ఉపదేశాన్ని నేడు కొందరు వ్యక్తులు ఉపయోగింపజూడడం విషాదకరం.

[21]దుష్టత్వాన్ని సంపూర్ణంగా ప్రతిఘటించక పోవడంవలన తప్పుచేయడాన్ని ప్రోత్సహించినట్టౌతుంది. అయినా దాని తీవ్రమైన బోధను మెత్తగా మార్చడానికి ప్రయత్నించవద్దు. కొండమీద ప్రసంగంలో 39నుండి 42వచనాలు బహు సవ్వాలుతో కూడినవైయున్నాయి. ప్రభువు తీర్పులోనికి నిలబెట్టబడడమే దీనికి గొప్ప ఉదాహరణయై యుంది. [22]లూకా వివరణ రెండు భాగాలను కలుపుతుంది (లూకా 6:27–30, 32–36). [23]శత్రువులు ఇశ్రాయేలీయులను బాధించినందుకు పాతనిబంధన వారికి శిక్షను విధించిందిగాని, (ఉదాహరణకు, ద్వితీయో. 23:3–6 చూడు) యూదులు శత్రువులను ద్వేషించాలని అది బోధించలేదు. వారు దుర్నీతిని ద్వేషించాలి (కీర్తన. 97:10; సామె. 8:13). కాని ప్రజలను కాదు. [24]దేవుడు "పరిపూర్ణుడైయున్నట్టు" "పరిపూర్ణులుగా" ఉండుడి అనే సవ్వాలు (మత్తయి 5:48) అనేకులకు అక్కర కలిగించింది. పాపం లేనివారైనట్టు మనలో పరిపూర్ణులు ఎవ్వరును లేరు గనుక అలా జరిగింది (రోమా 3:23). దేవుడు కనికరముగలవాడైనందున కనికరం గలవారైయుండుడని లూకా తెలిపింది (లూకా 6:36). మనం కనికరం గలవారైయుండాలి. కనికరం విషయంలో దేవుడు పరిపూర్ణుడైయున్నట్లు మనము కూడ ఉందుము–నీతిమంతులకు, అనీతిమంతులకు కనికరం చూపుదాం అనేదే సందేశం (మత్తయి 5:45). [25]"ధర్మము చేయునప్పుడు" అన్నదానికి మత్తయి 6:1 "నీతిని జరిగించు"– అన్నట్టు హెచ్చరిక ఉంది. [26]చూచేదాన్ని చేయడం ఒకవంతు, (మత్తయి 5:16), చూడాలని చేయడం మరొవంతు (6:2, 5, 16 చూడు). కన్పించేలా చేయవచ్చు; కన్పించడానికని చేయకూడదు. [27]J. W. McGarvey and Philip Y. Pendleton, *The Fourfold Gospel or A Harmony of the Four Gospels* (Cincinnati: Standard Publishing Co., 1914), 251. [28]యేసు ఈ ప్రార్థనను ఎన్నడూ ప్రార్థించక పోయినా, దీనిని ప్రభువు ప్రార్థన అని సాధారణంగా పిలుస్తారు. దీనికి సరియైన ప్రయోగం – "ప్రార్థన". ఈ ప్రార్థనలో ఎక్కువ భాగం మరోసారి రిపీట్ చేయబడింది (లూకా 11:2–4). ప్రార్థనను గూర్చిన వివరాలకు "క్రీస్తు జీవితం, భాగం 7"లో చూడు. [29]ఉపవాసం మీద – "ఉపవాసము, క్రైస్తవుడు" అనే పాఠాన్ని కార్యగ్రంథం, భాగం–3 చూడు. [30]Warren, 23-30

[31]Richard Rogers, *The Life of Christ and His Teaching* (Lubbock: Sunset International Bible Institute External Studies Department, 1995), 26-27.